మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 6 నవంబరు 2024 పేజీలు 8

# మక్తల్‌లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**మక్తల్ మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళ వారం మక్తల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి, వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఊట్కూరు మండలం తిప్రాస్ పల్లి వద్ద గల పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. పత్తి లోడ్ తో వచ్చే వాహనాల గేట్ ఎంట్రీ తో మొదలుకొని పత్తి తేమశాతం పరిశీలన, పత్తి తుకాలు, రైతు వేలిముద్ర తో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటిపీ విధానాన్ని ఆమె కంప్యూటర్ లో క్షుణ్ణంగా పరిశీలించారు. పత్తిని విక్రయించిన రైతుకు ఎన్ని రోజుల్లో డబ్బు అతని ఖాతాలో జమ అవుతుందని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావివ్వద్దని ఆదేశించారు. అదే మిల్లులో కొనసాగుతున్న ప్రైవేటు పత్తి కొనుగోలు కేంద్రంలో విక్రయాల పై ఆమె ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాగనూరు, గుడేబల్లూర్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధన లను అనుసరించి ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.అయితే వరిధాన్యం తేమశాతాన్ని తమ పొలాల వద్దే చూసే విధంగా అధికారులకు సూచనలు చేయాలని కొందరు రైతులు కలెక్టర్ ను కోరారు.స్పందించిన కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఏమీ చేయలేమని, రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కాగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కు సంభందించి తేమ శాతం యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్నీ బస్తాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, కేంద్రాలకు వచ్చే రైతులకు అన్ని వసతి, సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. చివరగా కలెక్టర్ కృష్ణా మండలంలోని సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేశారు. కర్నాటక ధాన్యం మన జిల్లా లోకి రాకుండా చెక్ పోస్టు వద్ద నిఘా పెట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రభుత్వం సన్నరక%శీ% ధాన్యానికి ఇస్తున్న రూ.500 బోనస్ మన రైతులకే లబ్ధి చేకూరాలని, ఇతర రాష్ట్రాల రైతులకు వెళ్లకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, తహసీల్దార్ కృష్ణ దయాకర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి భారతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

## - భారత్ మాల రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం గట్టు మండలోని తప్పెట్ల మోరుసు, అరగిద్ద గ్రామంలో భారత్ మాల నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హైవే అథారిటీ అధికారులతో రహదారి నిర్మాణం సంబంధిత భూముల వివరాలను, భారత్ మాల రహదారి మ్యాపింగ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల భూములకు సర్వీస్ రోడ్లు, కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోని సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన కనెక్టివిటీ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, ఎన్.హెచ్.ఎ.ఐ ఇంజినీర్ సురేందర్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ కురుమూర్తి స్వామి వారికి అలంకారోత్సవం

## - కురుమూర్తి స్వామికి సువర్ణ కాంతులు

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవం, వెంకటేశ్వరుడి ప్రతిరూపముగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారికి ముక్కెర రాజ వంశీయులు చేయించిన విలువైన బంగారు ఆభరణాలతో అలంకారోత్సవం జరగనుంది .వనపర్తి జిల్లా ఆత్మకూరులోని ఎస్‌బిఐ బ్యాంకులో భద్రపరిచిన బంగారు ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి మదనపూర్ మండలం కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా అమ్మాపూర్ గ్రామానికి చేరుస్తారు. అక్కడ ముక్కర రాజవంశీయులైన రాజా శ్రీ రామ్ భూపాల్ స్వగృహములో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా బంగారు ఆభరణాలను తీసుకువచ్చి కురుమయ్యకు అలంకరిస్తారు. రత్నాలు పొదిగిన కెరటాలు, వజ్రపురాలు ,పచ్చలు పొదిగిన మేల గజ్జలు, హస్తాలు, శంకు చక్రాలు, బుజకిరటాలు, మకర కుండరాలతో స్వామి వారు నిలువెల్లా సువర్ణ బూషితుడై భక్తులకు దర్శనం ఇస్తాడు. ఉదయం ఆత్మకూరులో ప్రారంభమైన ఆభరణాల శోభాయాత్ర సాయంత్రం కురుమూర్తి కొండలకు చేరుతాయి. అక్కడ ఆభరణాలు లెక్కించి ఆలయ అర్చకులకు అప్పగిస్తారు.










***8 న ఉద్దాల మహోత్సవం..*** స్వామివారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం. ఈ వేడుకకు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. స్వామివారి శరణు ఘోషతో కురుమతి గిరులు పులకరిస్తాయి. శివసత్తుల ఆటలు ,పాటలు చూసిన ప్రతి భక్తుడు పులకరించి పోతారు. ఏడుకొండలు గోవింద నామ స్మరణతో మార్మోగుతాయి. వారం రోజులపాటు నియమనిష్టలతో దళితులు తయారుచేసిన స్వామి వారి పాదుకులను కురుమూర్తి కొండలకు ప్రత్యేక పల్లకిలో తరలిస్తారు. ఈ వేడుకను చూసేందుకు లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. జాతరలో వెలిసిన వ్యాపార సముదాయాలు కురుమూర్తి స్వామి జాతరలో వివిధ వ్యాపారాల నిర్వహించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు తరలివచ్చి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నారు. హోటల్లు, మిఠాయి దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాలు ,రంగులరాట్నాలు వెలిశాయి.









## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమీటీ ఎన్నిక

### - ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కో కన్వీనర్‌గా పట్నం బంగారు మాల



**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల కేంద్ర పరిదిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్య నాయకులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్‌గా పట్నం బంగారు మాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు. తెలిజేశారు. నూతనంగా ఎన్నకోబడ్డ కోకన్వీనర్ పట్నం బంగారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన మాల తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ మంత్రి నరసింహయ్యకి, కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి కమిటీ కన్వీనర్ జి.చెన్నయ్య ,కరణం కిషన్, లక్ష్మణ్, గోపాల్, యాదయ్య, రాజశేఖర్, కన్వీనర్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలపుతూ నాకు బాధ్యతలు ఇచ్చిన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కోకన్వీనర్ గా నాపై నమ్మకం పెట్టి బాధ్యతలను అప్పగించారు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇలాంటి పిలుపునిచ్చిన ముందుండి పోరాడుతానని మాలల సమస్యల పైన మాలల అభివృద్ధి కోసం అనునిత్యం పోరాడుతాను అని పత్రిక ముఖంగా తెలిజేశారు.

## దేవరకద్రలో ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం



**దేవరకద్ర మేజర్ న్యూస్** : దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. హనుమాన్ చాలీసా చదవడం వల్ల . జ్ఞాపక శక్తి, ధార్మిక శక్తి, పెరిగి సకలజనులు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు.కనుక ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసా పారాయణము కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు. ప్రతి మంగళవారం సాయంత్రం 6:45 గంటలకు ప్రారంభమగును. వారు తెలిపారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

### - బాదేపల్లి మార్కెట్ చైర్ పర్సన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండలంలో వరి పంటలు పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్ పర్సన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి తెలిపారు. మండలంలో ఉన్న కొత్తూరు, వెలుగోమ్ముల ,అయ్యవారిపల్లి, చిల్వేర్, మున్ననూర్, వాడియాల, వేముల, బోయిన్ పల్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు తేమ శాతం తక్కువగా ఉండి వరి ధాన్యం తీసుకురావాలని సూచించారు. కింటాలుకు మద్దతు ధర 2330 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా సన్న రకం వరి ధాన్యానికి 500 బోనస్ రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.యస్ ఛైర్మన్ కూచురు శ్రీనివాస్ రెడ్డి, పి.ఏ.సి.యస్ వైస్ ఛైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ ఆశ్ర ఫాతిమా,మాజీ ఎంపిటిసి మొహమ్మద్ గౌసే, చెన్నయ్య ,సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ ,సాయిలు ,సత్యం గుప్తా ,ఉస్మాన్ ,నరేష్ గౌడ్ ,గోదా కృష్ణ ,నరేష్ గౌడు, సొసైటీ బాల రెడ్డి,సి.సి.లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు గాయాలు

**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట గ్రామ శివారులోని పంప్ హౌస్ దగ్గర మంగళవారం రాత్రి రెండు మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు వివరాలు ఎలా ఉన్నాయి గోపాల్పేట గ్రామానికి చెందిన నాగరాజు సంతోషాలు వనపర్తి లో సెంట్రింగ్ పని ముగించుకొని మోటర్ సైకిల్ పై గోపాల్పేటకు వస్తుండగా మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు సుక్క మధు రాసమని భాస్కర్ రాసమని రామకృష్ణాలు మోటార్ సైకిల్ పై గోపాల్పేట నుండి తిరిగి తాడ్పర్తికి వెళ్ళుచుండగా గోపాల్పేట పంప్ హౌస్ దగ్గర ఎదురుగా ఢీకొనడంతో తాడిపర్తి గ్రామానికి చెందిన ముగ్గురికి బలమైన గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు సంఘటనస్థలానికి ఎస్ఐ నరేష్ కుమార్ సిబ్బందితో వెళ్లి వారిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

# కర్ణాటక ధాన్యం జిల్లాలోకి రాకుండా నిఘా పెట్టాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**కృష్ణ మేజర్ న్యూస్ :** సరిహద్దు కర్ణాటక రాయచూర్ నుంచి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ వద్దా పకడ్బందీగా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలో రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను రైతులు దళారుల చేతుల మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మద్దతు ధరతో పాటు సన్నరకం ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందజేయడంతో రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా జిల్లా నుండి రైతులు సరిహద్దు కర్ణాటక కు ధాన్యాన్ని తీసుకువెళ్లకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయాలని అన్నారు. అంతకుముందు గుడేబల్లూర్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఆనంతరం తమ పొలాల వద్దకే అధికారులు వచ్చి వరి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని రైతులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏమి చేయలేమని రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని రైతులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి తేమశాతం యంత్రాలు ,గన్నీ బస్తాలు ,ఎలక్ట్రానిక్ కాంటాలు అందుబాటులో ఉంచుకోవాలని కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్, మార్కెట్ కార్యదర్శి భారతి,మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, తాహసిల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల ఫోరమ్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాను

### - నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక : జిల్లా అధ్యక్షులుగా అంతయ్య



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో దళిత జర్నలిస్టు పోరం సంఘం బలోపేతానికి ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు కాసేపు జాన్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దళిత జర్నలిస్టు ప్రతి ఒక్కరు సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కొన్ని సమస్యల వల్ల గత కొద్ది రోజులుగా దళిత జర్నలిస్టు పోరం కార్యక్రమాలు చేపట్టకపోయామని గుర్తు చేశారు. దళిత జర్నలిస్టులందరూ ఐక్యమత్యంగా ఉండి సంఘాన్ని అన్ని విధాలుగా ముందుకు నడిపించాలని అన్నారు. దళిత జర్నలిస్టుల హక్కుల సాధనకై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీలో చోటు కల్పించాలని. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల శాంక్షన్ లో ముందు వరుసలో దళిత జర్నలిస్టులకు కేటాయించాలని. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అంబేద్కర్ అభయ హస్తం పథకంలో దళిత జర్నలిస్టులకు చోటు కల్పించాలన్నారు. మన హక్కుల సాధనకై ప్రతి ఒక్కరం ముందుండి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా అంతయ్య.ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్, ఉపాధ్యక్షులుగా జట్టి తిరుపతయ్య, నాగార్జున, వరుణ్, కోశాధికారి గా చింత కృష్ణయ్య తెలకపల్లి సూర్య రిపోర్టర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా నాగేంద్ర, ప్రచార కార్యదర్శిగా సంగీత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజినేపల్లి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు రాష్ట్ర ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల నరేష్. అవుట శ్రీనివాస్. పట్టాభి. దామోదర్. సుదర్శన్. జిల్లా నుండి వచ్చిన దళితజర్నలిస్టులు పాల్గొన్నారు.

# త్వరలోనే మున్సిపాలిటీలకు కొత్త కమిషనర్లు

### - నిధులు మంజూరు చేసి అభివృద్ధి దిశగా మున్సిపాలిటీ - మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న ఆలంపూర్ వడ్డేపల్లి ఐజ మున్సిపాలిటీలకు నూతన కమిషనర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్ళడం జరుగుతుందని ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు . మంగళవారం రోజు హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి అలంపూర్ మున్సిపాలిటీ వడ్డేపల్లి ఐజ మున్సిపాలిటీలపై ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక కమిషనర్లను త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని సంపత్ కుమార్ కు హామీ ఇచ్చారు . జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉన్న నాలుగు మున్సిపాలిటీలలో అలంపూర్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలు ఉన్నాయని వాటిలో భాగంగా గద్వాల మున్సిపాలిటీకి కూడా ప్రత్యేక నిధులు కేటాయించి గద్వాల అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేటట్లు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు హామీ ఇచ్చారు. వడ్డేపల్లి ఐజ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మున్సిపల్ కమిషనర్లు లేకపోవడం వలన కొంత జరగాల్సిన అభివృద్ధి పనులకు కొరతగా ఏర్పడిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగినది ఇట్టి విషయాన్ని విన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ యొక్క మున్సిపాలిటీ పరిధిలకు కమిషనర్లు తొందరలో విధులకు హాజరవుతారని తెలిపారు. అలాగే మీ యొక్క మున్సిపాలిటీ అభివృద్ధిపై అభివృద్ధి కై నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత రామకృష్ణారెడ్డి మరియు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రామాపురం జగన్ గౌడ్ తదితరులు పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి దోబ్బలి అంజనేయులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి ముఖ్య సమావేశాల సందర్భంగా నేడు మంగళవారం హైదరాబాద్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్థాయి సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి దోబ్బలి అంజనియులు పాల్గొనడం జరిగిందని వారి వెంట సహాయ కార్యదర్శి జమ్ములనా రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మెట్టు.అంజమ్మ తదితర రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు నివారణపై బికే లక్ష్మాపూర్‌లో కళాజాత



**పదర, మేజర్‌న్యూస్:** పొగాకు, పాన్ మసాలా, జరద, గుట్కా తదితర మత్తు పానీయాలు వాడకం వలన వచ్చే క్యాన్సర్ తదితర వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారధి, ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండల పరిధిలోని బి కే లక్ష్మాపూర్ ,బి కే లక్ష్మాపూర్ తాండ లలో శనివారం నాడు ప్రజలకు అవగాహన కల్పించారు, ముఖ్యంగా మత్తు పానీయాల వలన యువత ఆరోగ్యపరంగా ఎంతో నష్టపోతున్నారని దీనివల్ల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారని ప్రజలకు అవగాహన కల్పించారు, ముఖ్యంగా మత్తు పానీయాలతో పాటు స్మార్ట్ ఫోన్ ను పిల్లలకు దూరంగా ఉంచాలని దీనివల్ల చాలామంది యువత చెడు వ్యసనాలకు బానిసలై చదువుకు దూరం అవుతున్నారని ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు, పదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ మురళీధర్ రావు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భాస్కర్, పార్వతమ్మ, రేణుక, శివ నాగులు, శివయ్య, సికిందర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌కు మౌలిక వసతుల కల్పన



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ఇంది రానగర్ అంగన్వాడి సెంటర్లో కనీస మౌలి క వసతులు లేక గర్భిణీలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు పర్షపాకుల శేఖర్ మంగళవారం కల్వకుర్తి విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకుపోవడంతో వెంబడి స్పందించిన ఏఈ అంగన్వాడి సెంటర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తన సొంత డబ్బులతో రెండు కుర్చీలు, ఒక ఫ్యాన్‌ను అంగన్వాడి సెంటర్‌కు శేఖర్ అందజేశారు, ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ అంగన్వాడిసెంటర్‌లో మంచి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని ప్రతి చిన్నారి అంగన్వాడి సెంటర్ కు పంపించాలని కోరారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సెంటర్ల లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాం పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ బీసీ ఉపాధ్యక్షులు మరదకు సైదులు యాదవ్, కల్వకుర్తి బిసి టౌన్ ప్రెసిడెంట్ కోడెల గణేష్, కల్వకుర్తి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇంజమూరి కరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్, రవీందర్ గౌడ్, సాయి, విజయ్, సైదులు, ఉన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**కోస్గి మేజర్ న్యూస్:**కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నియో జకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి పాల్గొని మంగళవారం లబ్ధిదా రులకు చెక్కులను అందించారు. గుండుమల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 20 మందికి షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి,5గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి గుండుమాల్ పెద్ద చెరువులో చేపపిల్లలను పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, తహసీల్దార్ భాస్కర్ స్వామి, ఆర్ఐ వెంకట్ రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమప్ప, పార్టీ మండల అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మధుకర్ రావు, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### : చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వై లక్ష్మణ్ రావు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వై లక్ష్మణ్ రావు అన్నారు. మంగళవారం కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిసిపియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వై లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థతో పాటు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జరుగుతుందని అన్నారు. గ్రామాలలో 18 సం,, రాలలోపు పిల్లలు బడి బయట ఉండకుండా అందరినీ పాటశాల కు రెగ్యులర్ గా హాజరై విద్యను అభ్యసించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు.గ్రామాలలో బాలల హక్కుల కొరకై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. పిల్లలతో పనులు చెప్పిస్తే కేసులు నమోదు అవ్తయని అన్నారు. ఇటీవల చాలా మంది పిల్లలు పాటశాల మానివేసి పత్తి చేను పనులకు వెళ్తున్నారని వారి పై దృష్టి పేట్టి వారినీ విముక్తి కల్పించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పర్చచాలని అధికారులకు సూచించారు. అదే విధంగా బాల్య వివాహాలు జరగకుండా అవగహన సదసులు నిర్వహించాలని కోరారు. ఎక్కడైనా పిల్లలూ పనుల్లో ఉంటే. మరియూ బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1098 కి సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. కనుక గ్రామాల ప్రజలు సహకరించి పిల్లల బంగారు భవిషత్ కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొనేర్ సంస్థ డైరెక్టర్ సలీమ్.డి సి పి యు శ్రీశైలం.జిల్లా లేబర్ ఆఫీసర్ రాజు కుమార్ . జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రసన్న.లక్ష్మయ్య.కొనేర్ సంస్థ కో ఆర్డినేటర్ ఆంజనేయులు.అడిసినల్ కో ఆర్డినేటర్ లు ఎం శ్రీనివాస్ యాదవ్.జాకీర్ హుస్సేన్. చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ సురేష్,రేణుక. తది తరులు పాల్గొన్నారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

### - అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో వరి పంటలు పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు తెలిపారు. మండలంలో ఉన్న ఆచా ర్యపూర్,కోయిలకొండ, ఇబ్రహీం నగర్ ,వీరంపల్లి ,సూరారం, శేరి వెంకటపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు తేమ శాతం తక్కువగా ఉండి వరి ధాన్యం తీసుకురావాలని సూచించారు. కింటాలుకు మద్దతు ధర 2330 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా సన్న రకం వరి ధాన్యానికి 500 బోనస్ రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రాజ గణేష్, ఎంపీడీవో కాలప్ప, ఐకెపి ఎపిఎం మల్లేష్, మండల వ్యవసాయ అధికారి రాంపాల్, ఏఈఓ కొండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, సత్యపాల్ రెడ్డి, పి .శేఖర్, రవి నాయక్, విటల్ నాయక్ ,రామస్వామి, వెంకటేష్ యాదవ్, సీసీలు నరేష్, కేశవులు, వివో ఏలు చెన్నయ్య, రాజు, నరేష్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

# చేపల ఉత్పత్తిని పెంచుతాం : కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏ తిరుపతిరెడ్డి



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండలంలో మన్నాపూర్ మరియు మద్దూరు కాచెరువులో 100% ఉచిత చేప పిల్లలను ముదిరాజుల అభ్యున్నతికి చెరువుల్లో వదిలిపెట్టరు .తెలంగాణా రాష్ట్రంలో ఈ వర్షాకాలం పుష్కలంగా కురవడం ద్వారా చెరువుల నిండా నీరు నిలవడంతో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని చేపట్టారు. చేపల ఉత్పత్తికి పెంచుతామన్నారు, కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపల్లి,మద్దూరు మండలాల్లో చేపల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి రహ్మాన్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ బీములు, పీఏసీయస్ అధ్యక్షులు నర్సింలు, మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, కే తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి,రమేష్ రెడ్డి,రాజ శేఖర్ రెడ్డి, నిడ్జింత మత్స్య శాఖ అధ్యక్షుడు విజయ్ , విరేశ్ గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి, చెన్నప్ప నగేశ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు



**లింగాల, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా మంగళవారం అవుసలి కుంట గ్రామంలోని తమ స్వగృహానికి అధికారులు స్టిక్కర్ అంటించారు. నేటి నుండి చేపట్టబోయే కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక విద్య, రాజకీయ, కుల, ఉద్యోగ వివరాలు సేకరించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగనన చేస్తామని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ ను పక్కగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల గణన ద్వారా బలహీనవర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. పేదరికాన్ని నిర్మూలిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీతోనే అన్ని రంగాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో పారదర్శక పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు రైతులకు న్యాయం జరుగుతున్నదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు పక్క హామీలను అమలు పరుచుతున్నదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ పై ప్రత్యేక కమిషన్ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని అధికారులకు కోరారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా పట్టిన కుటుంబ సర్వే ప్రక్రియ సజావుగా విజయవంతం కావడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోమాల్ విద్యార్థిని"శాంతి" రాష్ట్రస్థాయి క్రీడాకు ఎంపిక



**నవాబుపేట మేజర్ న్యూస్:** నిన్న జరిగిన జోనల్ స్థాయి డిస్కస్ త్రో లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన క్రీడా పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోమాల్ లో10,వ,తరగతి చదువుతున్న విద్యార్థిని జె.శాంతి ద్వితీయ బహుమతి సాధించి.రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనదని, పాఠశాల పిఈటి ఖాజామైనొద్దీన్ తెలిపారు. విద్యార్థి శాంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాములు, ఉపాధ్యాయ బృందం పోమాల్ గ్రామ నాయకులు అభినందించారు.

## భక్త మార్కండేయ ఆలయంలో ఆకాశ దీపం ఏర్పాటు



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అధ్యక్షులు పర్వతాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు దీపాలు వెలిగించడానికి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు ఆకాశదీపం వెలిగిస్తామని తెలిపారు. ఆలయ అర్చకులు చిదంబర శర్మ, రాఘవేంద్ర శర్మ గార్లచే ఆకాశదీపం వెలిగించి ప్రారంభించారని తెలిపారు.

## అరుణాచలం గిరి ప్రదక్షిణ కై ఆర్టీసీ స్పెషల్ బస్సు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలకు నారాయణపేట బస్సు డిపో శుభవార్త తెలియజేశారు. తమిళనాడులోని అరుణాచలం గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 15 న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడపాలని నిర్ణయించింది. ఈ బస్సు.. నవంబర్ 13న సాయంత్రం 7 గంటలకు నారాయణపేట బస్టాండ్ నుండి బయలుదేరి ఉదయానికి ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం , వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం నవంబర్ 14వ తేదీ రాత్రి 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుందని తెలిపారు. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 15 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి 16 న ఉదయం 8 గంటలకు నారాయణపేటకు చేరుకుంటుందని అన్నారు అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీఎస్ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీధరను ఒక్కొక్కరికి రూ.3900గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు, బోర్డర్ టాక్సు మరియు టోలు టాక్సులు కలుపుకొని టూర్‌ప్యాకేజీగా అందిస్తుంది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరిప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకొనగలరు. ఈ టూర్ ప్యాకేజీని నారాయణపేట బస్టాండ్‌లో రిజర్వేషన్ కౌంటర్లలో బుక్ చేసుకోవచ్చు అని ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 7382826109 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని డిపో మేనేజర్ లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ పట్టణాలలో కుల గణ సర్వే మెప్మా ఆర్పిలకు అప్పజెప్పాలి

### - మెప్మా పిడికి వినతి పత్రం అందజేసిన అర్పిలు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన సర్వేను మునిసిపల్ పట్టణాలలో ఆర్పీలకే అప్పజెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్, మెప్మా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్యమ్మ అద్వర్యంలో మెప్మా పీడీ నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీతకు మంగళవారం రోజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీపట్టానాల్లో పనిచేస్తున్న ఆర్పిలకు వార్డులలో అన్ని కుటుంబాలపై సంపూర్ణ అవగాహన ఉంటుందని , సమగ్రంగా సర్వే చేయగలరన్నారు , సర్వే శిక్షా ఇచ్చి తీర ఉపాధ్యాయుల చేత సర్వే చేయలని ప్రభుత్వం నిర్ణయం చెయ్యడం అర్పిలకు అన్యాయమన్నారు డిగ్రీ , పీజీ, బీడీ చదువుకున్న ఆర్పీలు ఉన్నారు. కావున కులగణన సర్వేలో ఆర్పీలకు అప్పజెప్పాలని కోరారు. మెప్మా పిడి స్పందిస్తూ మీరు తెలియజేసిన సమస్యను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామి ఇచ్చారు . వినతి పత్రం అందజేసిన వారిలో ఆర్పీల యూనియన్ నాయకులు లింగమ్మ ,సుజాత, గౌసియా నాగేంద్రమ్మ, జి లక్ష్మీ, రఘుబాయి పరమేశ్వరి తదితరులు ఉన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవాలందించాలి

### - రాష్ట్ర డీజీపీ జితేందర్ - పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర సమీక్షా సమావేశం



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం డిజిపి కార్యాలయం నుండి పోలీస్ ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి దృశ్య నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాందాస్ తేజావత్ వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీసుశాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు డిసిఆర్బి ఎస్సై , రవి ప్రకాష్, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోరు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన ధరలకే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్





**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని ఎరువుల దుకాణదారులకు జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ ఆదేశించారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్, ఈర్లదిన్నె, నాగల్ కడుమూరు గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణాలను గోవిందు నాయక్ పరిశీలించారు. ఎరువుల దుకాణాల యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వం విధించిన ధరలకే రైతులకు ఎరువులను అమ్మాలని సూచించారు. రైతులకు విక్రయించే ప్రతి ఎరువులు కూడా స్టాక్ రిజిస్టర్లో నమోదు చేసి ఆన్లైన్లో పిఓఎస్ మిషన్లో ఎంత చేసిన తర్వాతనే రైతులకు విక్రయించాలని దుకాణదారులకు గోవిందు నాయక్ ఆదేశించారు. నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించినట్లయితే చట్టరీత్య ఎరువుల దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రైతులు పండించిన వరి ధాన్యం కుప్పలను ఆయన పరిశీలించారు. రాబోవు వారం, పది రోజులలో వరి కోతలు ప్రారంభం అవుతున్నవి కనుక రైతులందరూ జాగ్రత్తలను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ రైతులకు సూచనలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ప్రకటించిన ధరల ప్రకారం మిల్లర్లు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వరి క్వింటాల్కు గ్రేడ్ ఏ 2320 రూపాయలు, కామన్ గ్రేడ్ 2300, బోనస్ 500 రూపాయలు క్వింటాల్కు ప్రభుత్వం చెల్లిస్తుందని గోవింద్ నాయక్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### - అల్లంపూర్ మార్కెట్ యార్డ్ నందు అవగాహన సదస్సు

### - జోగులాంబ గద్వాల జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** పర్వత ఉన్న ప్రతి ఒక్కరికి చిన్న తరహా పరిశ్రమలలో ఉపాధి హామీ కల్పించడం జరుగుతుందని నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర ఇన్చార్జి ఎస్ఎస్ సంపత్ కుమార్ ఆదేశాలతో అమలు చేయడం జరుగుతుందని జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి దీపక్ ప్రజ్ఞ అన్నారు. మంగళవారం రోజు అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు,ప్రైవేటు పరిశ్రమంలో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవగాహన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు మరియు ఉపాధి అవకాశాల ఏర్పాటు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్యలలో ఎంతో ప్రావీణ్యం ఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనకబడి పోయే నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి, చిన్న మధ్యతర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు సంబంధిత బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారని వారు కల్పించే ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. అల్లంపూర్ నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన యువతి యువకులు గ్రామాల్లోని అందరికీ అవగాహన కల్పించాలని,తెలంగాణ చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో అలంపూర్ నియోజకవర్గం ముందుండాలని కోరారు జిల్లా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తుందని అన్నారు. అలాగే ఇటీవల జోగులాంబ గద్వాల జిల్లా నూతనంగా గ్రంథాల చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన నీలి పేను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలను సద్వినియోగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కో ఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ పిసిసి అధికార ప్రతినిధి షేక్షావలాచారి ఎన్ ఎస్ యు ఐ వెంకటేష్ జోగుల రవి ఉండవెల్లి మండల అధ్యక్షుడు గోపాల్ జగన్మోహన్ నాయుడు దస్తగిరి జయన్న నాయకులు కార్యకర్తలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ మెరిస్ ఇండియా పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో మంగళవారం ఆపరేషన్ మెరిస్ ఇండియా పౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని గ్రామీణ ప్రాంతాలలో కూడా నైపుణ్యత స్కిల్స్ కలిగి ఉండాలని ఉదేశంతో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు ఈ అవకాశాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకొని ,వినియోగించుకోవలన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ దళిత సేవ సమితి జిల్లా అధ్యక్షులు గజలప్ప మార్కెట్ కమిటీ సభ్యుడు వెంకటప్ప తో పాటుగ్రామ అంగన్వాడి టీచర్లు శశికళ. వెంకటమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ మాణిక్యప్ప పంచాయతీ కార్యదర్శి వెంకటప్ప సంస్థ సభ్యులు అశమ్మ, కృష్ణవేణి, శాలిని, ఇందిరా, సంతోష, కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం టీచర్ అనసూయ మండల కళాకారుడు లాలప్ప, డీ ఎస్ ఎస్ మండల ఉపాధ్యక్షులు మాల హన్మంతు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధర్మేంద్ర, బీసీ సెల్ మండల అధ్యక్షులు కె.ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాణిక్యప్ప, బండగొండ అంజి, పెంటప్ప గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## ధర్మయుద్ధం మహాసభను జయప్రదం చేద్దాం - ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** ఈ నెల 7 వ తేదిన ఛలో పాలమూరు ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేద్దామని ఎంఆర్పీయస్ మండల సీనియర్ నాయకులు బంగారయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం లింగాల మండలంలోని గ్రామాలలో యంఆర్పియస్ నాయకులు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ళ ఎంఆర్పీయస్ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీక రణపై సుప్రీమ్ కోర్టుతీర్పు ద్వారా ఎబిసిడి వర్గీకరణ రాష్ట్రాలకు కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ఇచ్చిన హమి నేటి వరకు అమలుకు నోచుకోలేదని వాపోయారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరై దిశా నిర్దేశం చేయనున్న ధర్మ యుద్ధ మహాసభ వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ నాయకులు ఈశ్వర్, రామచంద్రయ్య, రాంబాబు, నరసింహ , సిద్దయ్య, వెంకటస్వామి, రాము, సుధాకర్ , పరమానంద, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు పీఎం విశ్వకర్మ నైపుణ్య శిక్షణ ప్రారంభం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జన శిక్షణ సంస్థన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఆ సంస్థ కార్యాలయంలో మంగళవారం రజకులకు పీఎం విశ్వకర్మ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాస్కర్, నారాయణపేట బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ పాల్గొని ప్రారంభించారు. చేతి వృత్తుదారులు పీఎం విశ్వకర్మ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జన శిక్షణ సంస్థ డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ కింద ఇప్పటివరకు 6 బ్యాచిల్లో 116 మందికి శిక్షణ ఇచ్చామని, బార్బర్ దోబీ వృత్తుల వారికి శిక్షణ ఇచ్చామన్నారు. జన శిక్షణ సంస్థ రిసోర్స్ పర్సన్ వసుంధర ఏపీవో వనజాదేవి, సత్యనారాయణ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, హర్షద్,బందగి పాల్గొన్నారు.

# 700 ఏళ్ల నాటి ఇంద్రేశ్వరాలయాన్ని పునరుద్ధరించాలి

## : పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి





**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ కు తాడూరుకు దాదాపు 6 కిలోమీటర్ల దూరంలో ఇంద్రకల్ గ్రామ పొలాల్లో ఉన్న కాకతీయుల కాలం ఇంద్రేశ్వరాలయం శిథిలావస్థలో ఉందని కాపాడి భావి తరాలకు అందించాలని పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా సీఈఓ డాక్టర్ ఈమనిశివనాగిరెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ కు చెందిన ప్రముఖ సాహిత్య అభిమాని .జర్నలిస్ట్ ముచ్చర్ల దినకర్ .కవి ఎదిరేపల్లి కాషాన్నలు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఇంద్రేశ్వరాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. గర్భాలయం ,అర్థ మండపం, మహా మండపం తో పాటు ఉన్న ఇంద్రేశ్వరాలయం 700 సంవత్సరాల నాటి కాకతీయ ఆలయ వాస్తు శిల్పానికి అద్దం పడుతుందన్నారు. ఆలయం విలువల ద్వారా శాఖలు శివలింగం దేవతలు మిగతా మండపాలతో ఆటో నందులు చక్కటి మహిషాసురమర్దిని శిల్పాలు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఉన్నాయని అన్నారు. చరిత్ర కు ప్రాధాన్యత గల ఈ శిల్పాలను భద్ర పరిచి ఆలయాన్ని పునరుద్ధరించాలని శివనాగిరెడ్డి గ్రామస్తులకు విన్నపం చేశారు . ఆలయానికి మరమ్మత్తులు చేసి గత వైవాన్ని సంతరించుకునేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుం వెంకటేశ్వర రెడ్డి గ్రామస్తులు కొత్తపల్లి జానయ్య ,వీ తిరుపతయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళల రక్షణకు బాధ్యత ఎవరిది ? : పాలమూరు ఎబివిపి జిల్లా కన్వీనర్ సతీష్



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో మంగళవారం పాలమూరులో మహిళలపై మరియు చిన్నారులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు మహిళ కన్వీనర్ అక్షయ మాట్లాడుతూ, రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై దాడులు ఒక అలవాటుగా మారాయని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేసింది అదేవిధంగా పాలమూరులో పది రోజుల క్రితం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ముందు ఒక మహిళపై ఇద్దరు దుండగులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్కు కూత వేటు దూరంలోనే దాడి చేశారు. ఆ దాడిని మరవకముందే ముక్కుపచ్చలారని మూడేళ్ల చిన్నారిపై పిస్తా హౌస్ లో పనిచేసే ఒక వ్యక్తి దాడి చేయడం మొత్తం పాలమూరు ఒక్కసారిగా ఉలిక్కిపడిందన్నారు. నిందితున్ని పోలీసులు వెంటనే అరెస్టు చేసినప్పటికీ అతని మానసిక స్థితి సరిగా లేదని పోలీసులు నిర్ధారించడం బాధాకరం మహిళలపై రాష్ట్రవ్యాప్తంగా అదేవిధంగా పాలమూరులో వరుస దాడుల న ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ శాఖ పాలమూరు జిల్లా ప్రతినిధులు ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి మహిళల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పాలమూరు నగరంలో వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్న యజమానులతో ఒక సమావేశం నిర్వహించి బయటి రాష్ట్ర వ్యక్తులు పనిచేసే వ్యాపార సంస్థల యజమానులకు తగిన సూచనలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది రాష్ట్రంలో మహిళలపై వరుస దాడులు జరుగుతున్నా వాటిపై వెంటనే చర్యలు తీసుకోవడానికి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి లేనియెడల రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బదిగే శివప్రసాద్, జోనల్ ఇన్చార్జిలు శివసాగర్, వరుణ్, సిద్దు, జయంత్, కళ్యాణి, వంశీ, హేమ, అక్షయ, నికిత, సాయి, అనుదీప్, కళ్యాణి, వేణు, పాల్గొన్నారు.

## నారాయణపేట మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా సస్యశ్యామలంగా మారాలంటే నారాయణపేట – మక్తల్ –కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలని వ్యవసాయానికి సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తమ పార్టీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశానికి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం నారాయణపేట జిల్లా ద్వితీయ మహాసభలు పట్టణ కేంద్రంలో ఈ నెల మూడు నాలుగున జరిగిన రెండు రోజులపాటు విజయవంతంగా జరిగాయని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందు ఉంచేందుకు మహాసభలో పన్నెండు తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు.నారాయణపేట– మక్తల్– కొడంగల్ ఎత్తిపోతల పథకము పనులు వెంటనే ప్రారంభించాని జిల్లాలో బీఈడీ,ఇంజనీరింగ్ ,పీజీ ,కాలేజీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని .జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కేంద్రాలలో నూతన కోర్సులతో కూడుకున్న ఐటిఐ ఒకేషనల్ వంటి వృతి విద్య కాలేజీలను ఏర్పాటు చేయాలని.సాగునుటి సమర్థ వినియోగానికి ప్రధాన వాగులు, గొలుసుకట్టు చెరువుల మధ్యలో చెక్ డ్యాములను నిర్మించాలని అన్ని మండలాల కేంద్రాలను కలిపె డబల్ రోడ్డు మంజూరు చేయాలని.మక్తల్ –నారాయణపేట రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని నేరేడగం భూత్పూర్ గ్రామాల నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ని అమలు చేయాలని .కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయాలని .జిల్లాలో పాలసీతాల కేంద్రాలను మంజూరు చేయాలని.చేనేత, మత్స్య, గొర్రెల మేకల పెంపక,గీత,క్షౌర, రజక తదితర వృత్తులకు చేయూత ఇవ్వాలని. అవసరమైన పనిముట్లు ,మార్కెట్ సదుపాయము, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని .మక్తల్ నియోజకవర్గ కేంద్రమును రెవిన్యూ డివిజన్ కేంద్రంగా గుర్తించాలని తీర్మానాలు చేయడం జరిగిందని వెంకట్రాంరెడ్డి అన్నారు. అదేవిధంగా మహాసభలలో సీపీఎం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని.జిల్లా కార్యదర్శిగా జి.వెంకట్రాంరెడ్డి , జిల్లా కార్యదర్శిగా ,కార్యదర్శి వర్గ సభ్యులుగా గోపాల్, అంజలాగౌడ్ పుంజనూరు ఆంజనేయులు, బాల్ రామ్,జిల్లా కమిటీ సభ్యులుగా గోవింద్ రాజ్,కాశప్ప, నరహరి,అశోక్, బాలప్ప ,దస్తప్ప బొమ్మన్ పాడ్ బల్ రామ్ మహ్మద్ అలీ, శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

## కుల గణనలో ముదిరాజ్ లు పాల్గొని తమ పేరు చివర ముదిరాజ్ చేర్పించాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు కావలి మొగులప్ప ఆధ్వర్యంలో బీసీ కులాల సర్వే పై సమావేశం నిర్వహించారు సమావేశనికి రాష్ట్ర ముదిరాజ్ నాయకులు ఆంజనేయులు ముదిరాజ్ పిఎసిఎస్ అధ్యక్షులు పుట్టి ఇదప్ప అంజప్ప, వెంకట్ రాములు అశోక్ చందు తిరుపతి , ఉపసర్పంచ్ శ్రీనివాస్ రాములు, మద్దూరు తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి జరగబోయే కులగణన కార్యక్రమంలో ముదిరాజ్ బంధువులు తప్పకుండా పాల్గొని మీ మీ గ్రామాలలో దగ్గరుండి మన ముదిరాజ్ బంధువుల సర్వే చేసే అధికారులకు సహకరిస్తూ పేరు ముందల ముదిరాజు అని వ్రాయించాలి ఇలా రాయించినచో రాష్ట్రంలో ముదిరాజుల జనాభా ఎంత ఉన్నదని కచ్చితంగా తెలుస్తుంది తద్వారా ముదిరాజ్ బంధువులకు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి మన వాటా మనకు అడగడానికి వస్తుంది ప్రతి గ్రామంలో ముదిరాజ్ బంధువులు గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని అధికారులకు సహకరించి కార్యక్రమము విజయవంతం చేయాలన్నారు తద్వారా విద్యా ఉద్యోగ అవకాశాలు రాబోయే స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆస్కారం ఉంటుదన్నారు కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పిఏసిఎస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దీ బీములు కోరారు.మంగళవారం కొత్తపల్లి మండలంలోని బూనీడ్,గొర్లోని బాయి, నిడిజింత, కిసన్ నగర్,దొరెపల్లి పలుగ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన వరి ఏ గ్రేడ్ రకానికి 2320,బీ గ్రేడ్ రకానికి2300రూపాయల ధర నిర్ణయించినట్లు తెలిపారు.అలాగే సన్న రకాలైన వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ తోపాటు 48 గంటల్లో రైతు యొక్క వ్యక్తిగత ఖాతాలో డబ్బులు జమచేయబ డునని పీఏసీయస్ అధ్యక్షులు నర్సింలు అన్నారు., కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్య ప్రకాష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి,%ఎ% తిరుపతి రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, వెంకట్ విజయ్, కృష్ణయ్యా, సీనియర్ నాయకులు అల్లీపూర్ తిమ్మారెడ్డి, వీరెష్ గౌడ్,రమేష్ రెడ్డి, ఏపీఎం నారాయణ,సీసీలు బుక్ కీపర్లు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం -జిల్లా ఎస్పీ

**నారాయణపేట మేజర్ న్యూస్:** మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## సిపిఎం జిల్లా మహాసభల ను జయప్రదం చేయండి : సిఐటియు




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 8 నుండి జడ్చర్ల పట్టణంలో జరగనున్న సిపిఎం 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కిల్లె గోపాల్, కురుమూర్తి కోరారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం అనుబంధ రంగాల జిల్లా జనరల్ పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక,కష్టజీవుల కోసం సిపిఎం పోరాడుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేసిందని తెలిపారు. ఎనిమిదో తేదీన జరిగే బహిరంగ సభకు కార్మికులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. సిఐటియు నాయకులు వీ కురుమూర్తి అధ్యక్షులు జరిగిన సమావేశంలో సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు పడాకుల వెంకటయ్య ,కృష్ణయ్య, అమాలి సంఘం నాయకులు గోనెల ఆంజనేయులు, గోనెల రాజు ,అంజి, గోకర నరసింహులు, మునిసిపల్ నాయకులు ఎర్ర నరసింహులు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు అంజమ్మ, సిఐటియు జిల్లా నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింత కుంట మండలం లో ఐ .కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ముచ్చింతల,అప్పం పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం పరిశీలించారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని,సన్నరకం ధాన్యం కు మద్దతు ధరకు అదనంగా 500 రూ.లు బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్యాడి క్లీనర్ లను ఉపయోగించి చెత్త,తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు.నిర్ణీత తేమ శాతం,నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యానికి క్రమ పద్ధతి లో టోకెన్ లు అంద చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ముచ్చింతల లో వరి కోత లు చేస్తున్న హార్వెస్టర్ లను పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టి 17 శాతం లోపల తేమ,తాలు లేని ధాన్యం తీసుకు వచ్చేలా వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు. పత్తి క్షేత్రం లో కూలీలతో మాట్లాడారు రోజు ఎంత కూలీ వస్తుంది ఎంత వరకు పని చేస్తారు.పత్తి పొలం లో కూలీ గా పని చేస్తున్న పులి జానకి ఇంటర్మీడియట్ చదువుకొని పనికి రావడం కలెక్టర్ గమనించి ఉపాధి అవకాశాలు గల అడ్వాన్స్ ఆధునాతన కోర్స్ లలో శిక్షణ పొందాలని అన్నారు.కలెక్టర్ వెంట పౌర సరఫరాల శాఖ డి.ఎం.విక్రమ్,సహకార అడిట్ అధికారి టైటస్ పాల్,అదనపు డి.అర్.డి. ఓ జోజప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెయిడ్ ఆర్టిస్టులతో మాజీమంత్రి డ్రామాలు : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్



**పాలమూరు మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్ పట్టణంలోని 523 సర్వే నెంబర్ లో అందులు,వికలాంగులు నిరుపేద కుటుంబాలకు చెందిన ప్లాట్ లలో అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ పట్టాలు సృష్టించి ప్లాట్లు అమ్ముకున్న నిచమైన కేసులో జైల్లో ఉంటే ఆ దుర్మార్గున్ని పరామర్శించడానికి మాజీ మంత్రి పెయిడ్ ఆర్టిస్టులతో డ్రామాలు చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఆరోపించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ గౌడ్ జైల్లో ఉండడాన్ని జీర్ణించుకోలేని మాజీ మంత్రి పిచ్చిలేసి ప్రవర్తిస్తున్నాడని రోజుకో పెయిడ్ ఆర్టిస్టులు తీసుకొచ్చి పాలమూరు ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రి మాటలు విని శ్రీకాంత్ గౌడ్ ను పరామర్శించడానికి రావడం కరెక్ట్ కాదని అతనిపై కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి స్థాయి నుండి మా స్థాయి వరకు ఒక మంచి గౌరవం, అభిమానం ఉందని తెలిపారు , పాలమూరు రాజకీయాల్లో వేలు పెట్టి తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు. మాజీ మంత్రి మాటలు విని మాట్లాడితే మీ పాపాల చిట్ట బట్టబయలు చేస్తామని సున్నితంగా హెచ్చరించారు. నాడు మాజీ మంత్రి అధికారంలో ఉన్నప్పుడు పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని మాజీ మంత్రి తన హయాంలో పోలీస్ స్టేషన్కు పిలిపించి నగ్నంగా పోలీసులతో కొట్టించి వీడియోలు తీసిన ఘటనలు పాలమూరు ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. మాజీ మంత్రి, అతని సోదరుడు చేసిన పాపాల వల్లే నేడు వారికి ఈ గతి పట్టిందన్నారు.ఇంకా చాలా అనుభవించాల్సి ఉందన్నారు., ఎన్ని ప్రయత్నాలు చేసినా పాలమూరు ప్రజలకు అన్ని విషయాలు తెలుసని అంత త్వరగా వారి దుర్మార్గాలు, అరాచకాలను మర్చిపోరని తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేందర్ రాజు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పాలమూరు ప్రజలు ప్యాకేజీ పట్వారి అంటున్నారని, తన స్థాయిని మరిచి ఒక దుర్మార్గునికి అండగా నిలబడడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఐదు శాఖలకు మంత్రిగా వ్యవహరించి ఒక పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేస్తే కేస్ అవుతుందని తెలియదా అని ప్రశ్నించారు. తన చుట్టూ ఉన్న బిఆర్ఎస్ నాయకులు పార్టీ వదిలి వెళ్ళకూడదనే ఉద్దేశంతోనే తనపై కేసు చేయించుకున్నాడని విమర్శించారు. తనపై కేసు ఉంటే అందరూ తన చుట్టే ఉంటారని కావాలనే సింపతి పెంచుకునేందుకు డ్రామాలు చేశారని,ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు అన్ని గమనించి జాగ్రత్తగుండాలని సలహా ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, నాయకులు సిరాజ్ ఖాద్రి ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఘన సన్మానం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్-14 బాలికల కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థులకు మరియు రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలకు ఎన్నికైన రజిత మరియు శ్రావణి లను కూడ శాలువాలతో ఘనంగా సన్మానించి, అదేవిధంగా పాఠశాల పి ఈ టి మద్దమ్మ మరియు కబాడీ కోచ్ ప్రవీణ్ కుమార్ లను కూడా శాలువాలతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఫెడరేషన్ బహుజన రమేష్ , మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె.పర్వతాలు, మండల సెక్టార్ కన్వీనర్ జె. ఆశన్న , పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కె.రవి , పట్టణ ఉపాధక్షులు కె.రవికుమార్, ఎస్సీ పెడరేషన్ యువజన కన్వీనర్ జె వంశీ కుమార్ , సెక్టార్ జెనరల్ సెక్రటరీ కె .శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జె.లక్ష్మణ్, జె.రవికుమార్, కే నాగరాజు, పట్టణ యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్ , జల్లాపురం సాయి కృష్ణ మరియు సొప్పరి రమేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి ఈ టి మేడం మద్దమ్మ , మరియు ఉపాధ్యాయ బృందం మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్ జె కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల నాయకులు అధికారులు





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని వెంకటాయ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి. మరియు నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాలు అనుసారం ప్రతి గ్రామ గ్రామంలోనూ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలియజేయడంతో ఈరోజు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని కావున ఎవరు కూడా రైతులు ఆధ్వర్య పడకుండా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల నాయకులు..అదికరులు తెలిపారు. ఈ కార్యక్రమము లో దేవరకద్ర మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి మాజీ ఎంపీపీ భారతి రెడ్డి కోన రాజశేఖర్ ఎంపీడీవో శ్రీనివాసులు .ఎంఆర్ఓ కృష్ణయ్య అగ్రికల్చర్ ఏవో అగర్వాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి వీరేష్, ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపాల్ రాజు గౌడ్ నార్లోని కుంట మాజీ సర్పంచ్ రామాంజనేయులు పార్టీ నాయకులు సాకలి వెంకటేష్, నక్క రఘు , వడ్ల పాండు , మరియు కార్యకర్తలు రైతులు, మహిళా సంఘాల అధ్యక్షులు తది తరులు.పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పత్రంలో డాడీ లంబాడా అని రాయాలి

## - డాడీ లంబాడ హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రఘునాయక్



**పాలమూరు మేజర్ న్యూస్ :** నేటి నుంచి 29 వరకు జరిగే సమగ్ర కుటుంబ సర్వే నివేదికలో డాడీ లంబాడా అని రాయాలని డాడీ లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రఘునాయక్ తెలిపారు. మంగళవారం మహబూబ్నగర్ జిల్లా పద్మావతి కాలనీ అంజయ్య నాయక్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.డాడీ లంబాడి ప్రజలందరూ కూడా క్యాస్ట్ అనే దగ్గర (డాడీ లంబాడ) అని రాయాలని, దీనివల్ల తెలంగాణ రాష్ట్రంలో డాడీ లంబాడీల జనాభా ఎంత ఉందన్నది ప్రభుత్వపరంగా మనకు తెలుస్తుందన్నారు. మన హక్కులు సాధించడానికి సులభంగా అవుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ నాయక్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు నాయక్, శ్రీను నాయక్ నాయకులు సరియా నాయక్, కాజా నాయక్,నాగేష్ నాయక్ పాల్గొన్నారు.

# అపరేషన్ మెరిస్ ఇండియా పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మేసిన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



**మద్దూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలెర్ల గ్రామంలో మంగళ వారం అపరేషన్ మెరిస్ ఇండియా పౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుటు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతు మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని గ్రామీణ ప్రాంతాలలో కూడా నైపుణ్యత స్కిల్స్ కలిగి ఉండాలని ఉదేశంతో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రని ప్రారంభించడం జరిగిందన్నారు ఈ అవకాశని మహిళలూ అందరు సద్వినియోగం చేసుకొనీ, వినియోగించు కోవలన్నరు . కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవ్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి నారాయణ,కృష్ణ టైలరింగ్ టీచర్ మౌనిక స్వాతి శారద గ్రామ ప్రజలు పెద్దలు మహిళలూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరంగా సదర్ నిర్వహించడం పట్ల హర్షం

## అఖిల భారత మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘువీర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సదర్ ఉత్సవాలను ప్రభుత్వ పరంగా నిర్వహించాలని నిర్ణయించడం సంతోషకరమని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు గత కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్, షాద్ నగర్, ఇతర ముఖ్యమైన పట్టణాలలో తెలంగాణలోని గొల్ల కుల బంధువులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటున్న "సదర్"ఉత్సవాలను ప్రభుత్వ పరంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో నిర్ణయించి జీవోను విడుదల చేయడం మనందరికీ చాలా సంతోషకరమైన విషయం అన్నారు. దేశంలోని పాల కొరతను తీర్చడానికి శ్వేత విప్లవం ఎంతో కారణమని అన్నారు. రైతు కుటుంబాలలో పెద్ద పెద్ద దున్న పోతులను పూజించే సాంప్రదాయం గొల్ల కుల బంధువులు దశాబ్దాలుగా నిర్వహించి పరోక్షంగా ప్రత్యక్షంగా బర్రెల ద్వారా పాల ఉత్పత్తికి సహకరిస్తున్న వైనం ఈ సదఆర్ ఉత్సవాలకు కారణం అన్నారు. దీనిని మన ముఖ్యమంత్రి ప్రభుత్వపరంగా నిర్వహించాలని జీవో విడుదల చేయడం గొల్ల కుల బంధువులందరికీ సంతోషకరమైన విషయం అన్నారు.

# సమాజంలో పాత్రికేయుల సేవాలు మహెూన్నత మైనవి



**నారాయణపేట టౌన్ మేజర్న్యూస్:** సమాజంలో పాత్రికే యుల పాత్ర మహెూన్నత మైనవని పాత్రికేయులు సమాజ శ్రేయస్సుకు సైనికుల్లా పని చేస్తు అన్యాయలను ఎదురించి నిజాలను నిర్భయంగా వార్తల రూపంలో సమాజానికి అందించే వారు పాత్రి కేయులని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్ అన్నారు ఐజేయూ అనుబంధ సంస్థ టియుడబ్ల్యూజె నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నారాయణ్ రెడ్డిని మంగళవారం బాలకేంద్రంలో ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పూల మాల శాలువ తలపాగ జ్ఞాపికతో సత్కారించి మిఠాయిలను పంపిణి చేశారు ఇకార్యక్రమంలో బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి జిల్లా అధ్యక్షులు వసంత్ కుమార్ సంగ నర్సింహులు చంద్రశేఖర్ రఘు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీల విధానంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్మనెంట్ చేయాలి

## పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను ఏజెన్సీల విధానంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్మనెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి సురేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అనుబంధ ఎం సి హెచ్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేసి ఆస్పత్రి కార్మికుల సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస వేతనాలకు నోచుకోక దశాబ్దాల తరబడి పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు వెట్టికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా కార్మికులకు సరైన పద్ధతిలో వేతనాలు పెంచలేదని దీనితో కార్మికులు తీవ్రమైన ఆర్థిక శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేసి సాధించుకున్న జీవో నెంబర్ 21 ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గవర్నర్ సంతకాలతో గెజిట్ అయిన జీవో అమలు చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మానవత దృక్పథంతో రోగుల మలమూత్రాలు ఎత్తిపోసి వెలకట్టలేని సేవలందిస్తున్న ప్రభుత్వ వైద్య రంగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను ఉద్యోగులందరినీ క్రమబద్రికరించాలని కోరారు. ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ ద్వారా ఎంపికైన ఆస్పత్రుల ఏజెన్సీల కాంట్రాక్టర్లు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐలు చెల్లించకుండా అడ్డగోలుగా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఆస్పత్రులలో కార్మికులకు భద్రత ఇతర సౌకర్యాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు కవిత రాణి,అనిత,ప్రేమ కుమారి, మంజుల, మహేశ్వరి, భాగ్యమ్మ, చంద్రకళ, తిరుపతమ్మ,రాములమ్మ, సుజాత, మహేష్, ఆనంద్, శ్రీహరి,బాను ప్రకాష్, చంద్రశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామలల్లో జోరుగా సాగుతున్న బి.జె. పి సభ్యత్వాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో బిజేపి మండల అధ్యక్షులు లాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో అయ్య వారి పల్లె, వెలుగొమ్ముల గ్రామాలలో రైతులకు బి.జె. పి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.బి బాలకృష్ణ చేతల మీదుగా బి. జె.పి పార్టీ సభ్యత్వాలు మంగళవారం రోజున ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను వివరించారు. కల్లాలు లేక వరి ,మక్కజొన్న, ధాన్యాలు రోడ్లపై రోజుల తరబడి ఆరబెట్టడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగు తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మైచర్ సాకుతో ఒక బస్తాపై రెండు మూడు కిలోలు అదనంగా జోకి రైతు లకు అన్యాయం చేస్తున్నారు. వెంటనే దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నాము, తక్షణ మే గోనె సంచులు సప్లై చేసి తక్షణమే ధాన్యాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాము. తక్షణమే రైతు ఖాతాలో వారి డబ్బులు జమ చేయాలని రవాణా హమాలీ దడవై ఖర్చులు ప్రభుత్వమే భరించాలని. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతు బంధు, రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసి నెలరోజులు గడిచినా, రాష్ట్ర ప్రభుత్వం నేటికీ రైతులకు రైతు బంధు డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయకుండా కాలయాపన చేయడం.. వృద్దాప్య, వికలాంగుల ఆడవాళ్ళ ఒంటరి మహిళల పెన్షన్లు ఇస్తానని మోసపూరిత ప్రభుత్వం వైఫల్యాలను రైతులు ప్రజలు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని ఈ సందర్భంగా తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో యం.బి బాలకృష్ణ బి.జె. పి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బి జె పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బిజేపి మండల అధ్యక్షులు లాలు ముదిరాజ్ , బాలరాజు గౌడ్, దేవేందర్,మురళి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు.



**అమరచింత, మేజర్న్యూస్:** లౌకికదేశంలో బిజెపి ప్రభుత్వం మతతత్వాన్ని పెంచి పోషించి నియంతృత్వంగా పాలన సాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు విమర్శించారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని చేనేత కార్మిక ఫంక్షన్ హాలులో సిపిఐ పార్టీ అమరచింత పట్టణ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి పట్టణ కార్యదర్శి భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయ రాములు మాట్లాడుతూ గత దశాబ్ద బిజెపి పాలనలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. రైతు, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి కార్మికులను, రైతులను మోసం చేస్తూ అధికారం చలాయిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారతదేశం మూడో ఆర్థిక వ్యవస్థ కానున్నదని గొప్పలు చెప్పుతున్న బిజెపి ప్రభుత్వం దేశంలో పేదరికంను నిర్మూలించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. దేశంలో ఆకలి సూచీలో భారతదేశం 108 స్థానంలో ఉందని ఆయన తెలిపారు. దేశం దరిద్రరేఖలో ఉన్న కేంద్ర ప్రభుత్వం లేనిపోని పచ్చి అబద్దాలను వల్లిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని విజయ రాములు పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కై ఉధృతంగా పోరాటాలు చేయాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, డి హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతూబ్ , ఏ ఐ టి యు సి జిల్లా నాయకుడు శ్యాంసుందర్, భారతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీత తదితరులు పాల్గొన్నారు.

# గజవాహనంపై ఊరేగిన కురుమూర్తి రాయుడు



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కురుమూర్తి స్వామి గజవాహనం పై విహరించారు.స్వామివారి ప్రధానాలయంలో రంగురంగుల పూలతో అలంకరించిన పల్లకిలో స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అల్లి పూర్ దాసులు పల్లకిని మోస్తూ స్వామివారి ఆలయం నుంచి కొండపై గల మోకాళ్ళ గుండు వరకు స్వామివార్లు గజవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ,ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పాలకమండలి సభ్యులు కమలాకర్, నాగరాజు, ఆలయ అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానంలో నిలిచిన జడ్చర్ల పోలీస్ స్టేషన్




**పాలమూరు మేజర్ న్యూస్ :** సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన 459 మొబైల్ ఫోన్లు కనుగొని సంబంధిత వ్యక్తులకు అందించడం లో జడ్చర్ల పోలీసు స్టేషన్ రాష్ట్ర స్థాయిలో 6 వ స్థానం లో నిలిచింది. మంగళవారం రాష్ట్ర డిజిపి జితేందర్ జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి ని డీజీపీ కార్యాలయానికి పిలిచి, ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పోలీస్ స్టేషన్ కి 6వ స్థానం వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ డి జానకి జడ్చర్ల సిఐ ఆదిరెడ్డిని అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మొబైల్ ఫోన్లు కనుగొనడం, వాటిని సంబంధిత వ్యక్తులకు అప్పగించడం అభినందనీయమన్నారు.ఫోన్ మిస్ అయిన పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఇది చాలా ఊరట కలిగించే విషయం అన్నారు

## విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

### హర్షం వ్యక్తం చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని అన్ని రకాల గురుకులాలు, పలు సంక్షేమ హాస్టళ్లు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మేలు చేకూరేలా కాస్మోటిక్స్, డైట్ చార్జీలను పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , గురుకుల విద్యా సంస్థల పరిధిలోని వసతి గృహాల కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచుతూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయంగా పేర్కొంటూ రాష్ట్ర విద్యార్థిని విద్యార్థుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతల అభినందనలు తెలిపారు. పెంపు కాస్మోటిక్ ఛార్జీల వివరాలు తెలియజేస్తూ 3 నుంచి 7వ తరగతి వరకు ప్రస్తుతం రూ.55 ఉండగా.. దానిని రూ.175కి పెంచారని.. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.75 నుంచి రూ.275 వరకు పెంచుతూ.. 40 శాతం పెరిగిన ఈ ఛార్జీల వలన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనున్నట్లు పేర్కొన్నారు. ఈ వివరాలకు సంబంధించిన జీవో కాపీని ఆదివార అధికారికంగా విడుదల చేశారని తెలిపారు. ఈ నిర్ణయం పట్ల యావత్తు విద్యార్థిలోకం హర్షిస్తుందని అన్నారు.

## మాతృ మరణాల సంఖ్య తగ్గించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య పరంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మాతృ మరణాల సమీక్ష సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లా వైద్యశాఖ అధికారిని, ప్రోగ్రాం అధికారి, సూపరింటిండెంట్లు, గైనకాలజిస్టులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎంసి చెకప్ సమయంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు గమనిస్తారా లేదా అని ఏఎన్ఎం లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకి వైద్య సలహాలలో ఏ ఏ విషయాలు చెబుతారని ఆశా కార్యకర్తలను ప్రశ్నించారు. గర్భిణీ సమయంలో వచ్చే ప్రమాద సంకేతాల గురించి వైద్యాధికారులు ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు వివరంగా తెలియజేసి వారి ద్వారా గర్భిణీలకు సలహాలు సూచనలు ఇప్పించాలని ఆమె తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఉండే గైనకాలజిస్టులు ఎన్సీపీ కార్డులో గర్భిణీ లను పరీక్షించేటప్పుడు పూర్తి వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాలో మాతృ మరణాలు చోటుచేసుకున్న వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో పాటు బాధిత కుటుంబ సభ్యులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శైలజ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై. మల్లికార్జున్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ నరసింహారావు సగరి, క్యాతన్ తిరుపతి, భవానీ, శ్రీలత, ఏం. పీహెచ్ఈఓ గోవిందరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మత్స్యకారుల అభివృద్ధి

### : కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలు వేస్తున్నారని నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని నాగుల చెరువులో ఉచిత చేప పిల్లలను మత్స్యకారులతో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులవృత్తులు అభివృద్ధి చెందిందుకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన ప్రోత్సాహాలను అందజేస్తున్నారని అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా ముదిరాజ్ సోదరులకు ఉపాధి అందడమే గాక ఆర్థికంగా బలపడడానికి అవకాశం ఉందన్నారు. కులవృత్తులను ఆదుకొని పేద ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కులవృత్తులను ప్రోత్సహించిన దాఖలా లేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి తగిన ప్రోత్సాహాలతో పాటు, సబ్సిడీలను అందజేస్తున్నామన్నారు. అనంతరం కోస్గి పట్టణంలోని బసవేశ్వర ఆలయంలో స్థానిక నాయకులు, వీరశైవ సంఘము నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యానగర్‌లోని హైమాస్ట్ లైట్ ను గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయకుమార్ తో కలిసి ప్రారంభించారు. బాహార్‌పేట్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయనిర్మాణాన్ని సైతం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, ఎంపీడీవో శ్రీధర్,మున్సిపల్ కమిషనర్ నాగరాజ్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు భీమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బాలేష్, ఇద్రిస్, భాను నాయక్, నాయకులు మేకల రాజేష్,మహిపాల్ రెడ్డి,సుధాకర్ గౌడ్, టెంట్ నర్సిములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటగడ్డ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాలుగా సౌకర్యాలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**దేవరకద్ర మేజర్ న్యూస్** దేవరకద్ర మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సందర్శించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులు పండించిన వరి ధాన్యాన్ని తూర్పు పట్టి మరియు వడ్లను ఎండిన తర్వాత మార్కెట్కు తీసుకొని తీసుకొని వస్తారని వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలలో తూకమును పక్కగా చేయాలని వరి ధాన్యములో చెత్త లేకుండా వరి ధాన్యాన్ని మార్కెట్కు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మార్కెట్కు వచ్చిన రైతులను కొద్దిసేపు ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులతో తెచ్చిన వరి ధాన్యాన్ని తేమశాతం 17% ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను కోరారు. వర్షాల వలన తడిసిపోకుండగా కొనుగోలు కేంద్రాల లో రైతులు వారి వరీ పై ప్లాస్టిక్ కావాలని ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్. తాసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసరావు. పంచాయతీ ఈవో సీత్యా నాయక్. సీఈఓ శ్రీనివాసులు. రైతులు మార్కెట్ యార్డ్ అధికారులు పాల్గొన్నారు.

## పియుపరిధిలో ఉన్న పీజీ సెంటర్లను బలోపేతం చేస్తాం - ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** మంగళవారం పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న వనపర్తి పీజీ సెంటర్,కొల్లాపూర్ పీజీ సెంటర్లను ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ వీసీ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీజీ సెంటర్లో మౌలిక వసతులు కల్పన కోసం చర్యలు తీసుకుంటామని, మెయిన్ క్యాంపస్ తో పాటు సమాంతరంగా పీజీ సెంటర్లను అభివృద్ధి చేస్తామని, ఆధ్యాపకులు సమయపాలన పాటించాలని, అల్మనాకును తూచా తప్పకుండా పాటించాలని, గ్రామీణ విద్యార్థులు పరిశోధన వైపు దృష్టి మళ్లించాలని, విద్యార్థులు క్రమము తప్పకుండాతరగతులకు హాజరైతే, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, త్వరలో పీజీ సెంటర్లలో ఉపాధి కల్పన కోర్స్ లు ప్రవేశపెడతామని అన్నారు. అనంతరం తరగదులలో ఉన్న విద్యార్థులతో అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీసీ వెంట డైరెక్టర్ పీజీ సెంటర్స్ ప్రొఫెసర్ జైపాల్ రెడ్డి, ఆయా పీజీ సెంటర్ల ప్రిన్సిపల్స్ డాక్టర్ మార్క్ పోలోనియస్, డాక్టర్ భగవంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నామినల్ రూల్స్ తప్పులు లేకుండా పంపాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ



**నారాయణపేట మేజర్ న్యూస్:** ప్రతి పాఠశాల నుండి విద్యార్థుల నామినల్ రూల్స్ తప్పులు లేకుండా పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ తెలిపారు. మంగళవారం ఆదర్శ బిఈడి కాలేజీలో నామినల్ రోల్స్ యుడైస్ పై అవగాహన కల్పించారు. డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు పూర్తి వివరాలు ఆధార్ నామినల్ రూల్స్ పంపాలన్నారు. ప్రహరీ కమిటీలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక అధికారి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ యుడైస్ ఫారం పూర్తిగా నింపాలన్నారు. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కేజీబీవీ, టీఎస్ ఎంఎస్, ఏఐడీఈవో, మన్నె పాఠశాలలలో ప్రహరీ క్లబ్బులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశిష్ట స్క్రీన్ టూల్స్ ద్వారా అందరూ విద్యార్థులకు స్క్రీన్ చేయాలన్నారు. డీఎస్ఓ భాను ప్రసాద్ మాట్లాడుతూ 2023- 24 నారాయణపేట జిల్లా ఇన్ స్పైర్ అవార్డులకు 18 జిల్లా స్థాయికి ఎంపికైందని తెలిపారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757